క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అర్వపల్లి : విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ మండల ఏఈ వాస శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. మండలంలోని కోదూరు, కుంచమర్తి, ఉయ్యాలవాడ గ్రామాల్లో సోమవారం ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు, అందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న నేచర్ ఫౌండేషన్ సభ్యులు

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని 42వవార్డులో నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సట్టు స్వామి వినిత దంపతులు ఏర్పాటు చేసిన మజ్జిగను ప్రముఖ న్యాయవాది, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హస్సేన్ హాజరై మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేచర్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేచర్ ఫౌండేషన్ సభ్యులు ఎల్లుట్ల మహేష్, సట్టు చరణ్, వెంకన్న, రఘు, మహేష్, వెంకటేశ్వర్లు, లింగయ్య, ప్రసాద్, పార్వతమ్మ, సుజాత, రేణుక, స్వాతి సైదమ్మ పాల్గొన్నారు.

ప్రతిరోజు ధ్యానం చేయాలి



ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న ప్రశిక్షకులు ఎంవీ రంగారావు

అర్వపల్లి : ప్రతిరోజు క్రమం తప్పకుండా ధ్యానం చేసి ఆరోగ్యంగా ఉండాలని సూర్యాపేట హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సెంటర్ ఇన్‌చార్జ్ ఎం.వెంకటరంగారావు కోరారు. అర్వపల్లిలోని ధ్యానశిక్షణ కేంద్రంలో ఆదివారం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్రమిషన్ ఆధ్వర్యంలో ఉచితయోగా, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఆదివారం జరిగే ధ్యాన కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రశిక్షకులు పులుసు వెంకటయ్య, పి.రమేష్, డి.సైదులు, పి.సంతోష, పి.ఉష, అభ్యాసీలు రమేష్, వీరయ్య, వెంకట్, అనిల్, సత్యనారాయణ, జనార్దన్, వీరయ్య, ఉమ తదితరులు పాల్గొన్నారు.

నాగయ్య కుటుంబానికి సంకినేని పరామర్శ

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు పిడమర్తి నాగయ్య సతీమణి పిడమర్తి నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం బాధితురాలి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాపర్తి వెంకన్న, చామకూరి వెంకటేష్, నాగేంద్రచారి, గుడిపూరి శ్రీనివాస్, ఆరె ప్రభాకర్ ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మధుకర్‌రెడ్డి

అర్వపల్లి : మండలంలోని అడివెంల, జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, పర్సాయపల్లి, కాసర్లపహాడ్, రామన్నగూడెం, కొమ్మాల, సూర్యానాయక్‌తండా, తిమ్మాపురం తదితర గ్రామాలకు చెందిన 20మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.8లక్షల చెక్కులను ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్ జలేందర్, నాయకులు బద్దం యాదగిరి, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, దల్వాయి శ్రీధర్, భద్రారెడ్డి, యాదగిరి, వజ్జె వీరయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, నల్లగుంట్ల శ్రీనివాస్, కొమారి మల్లయ్య, రింగు నరహరి, సైదుల కిరణ్, శ్రీకాంత్, లింగరాజు, పరమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చక్రయ్య చిత్రపటానికి పాలాభిషేకం

నూతనకల్ : మండలంలోని మిర్యాల మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య చిత్రపటానికి గ్రామస్తులు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. 45సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతూ శ్రీరామనవమి వేడుకలను వర్గరాజకీయాలకు అతీతంగా నిర్వహించిన వ్యక్తి నేడు కనుమరుగయ్యాడని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న, కనకటి పల్లా వెంకన్న, గునగంటి వెంకన్న, అనంతుల శ్రీనివాస్, వేల్పుల రఘు, రమేష్, కిరణ్, గణేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా చేపట్టారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : అలంకార్ రోడ్డులో శ్రీసీతారామ స్వామి కల్యాణంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల, తదితరులు



సూర్యాపేట : కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దంపతులు, భక్తులు



సూర్యాపేట : కల్యాణంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కృపాకర్



సూర్యాపేట : వేదాంత భజన మందిరంలో దర్శనం కోసం బారులు



సూర్యాపేట : బాలాజీనగర్‌లో శ్రీసీతారాముల కల్యాణం



పెన్‌పహాడ్ : అనంతారంలో శ్రీసీతారాముల కల్యాణంలో గ్రామస్తులు



ఆత్మకూర్(ఎస్) : పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న భక్తులు



సూర్యాపేట : అలంకార్ రోడ్డులో కల్యాణానికి హాజరైన భక్తులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఆలయంలో..



సూర్యాపేట : 45వ వార్డు విద్యానగర్‌లో..



సూర్యాపేట : బ్రాహ్మణ కల్యాణ మండపంలో..



సూర్యాపేటఅర్బన్ : తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు



సూర్యాపేట : 44వ వార్డులో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ దంపతులు



తిరుమలగిరి : శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



నూతనకల్ : తలంబ్రాలు తీసుకెళ్తున్న మార్కెట్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి



అర్వపల్లి : సీతారాముల కల్యాణోత్సవం



తుంగతుర్తి : కర్విరాలలో తాళిబొట్టు చూపుతున్న పూజారి



నూతనకల్ : కల్యాణానికి హాజరైన భక్తులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో పాల్గొన్న భక్తులు



పెన్‌పహాడ్ : అనంతారంలో అన్నదానం..



మద్దిరాల : కుక్కడంలో భజనలు చేస్తున్న భక్తులు



ఆత్మకూర్(ఎస్) : తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో గల అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, జయపాల్‌రెడ్డి, కోటిరెడ్డి, అర్చకులు భీంపాండే, శ్రీరాంపాండే, అంకిత్‌పాండే, భక్తులు పాల్గొన్నారు.

వాటర్‌కూలర్ ఏర్పాటు అభినందనీయం



వాటర్ కూలర్‌ను ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ నారాయణ

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్ల దాహార్తిని తీర్చేందుకు వాటర్‌కూలర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని డిపో మేనేజర్ జీఎల్ నారాయణ అన్నారు. ఆదివారం డిపోలో రిటైర్డ్ ఉద్యోగి సుంకరి శ్రీనివాస్ కుమార్తె ఎన్‌ఆర్‌ఐ సుంకరి శ్రావ్యశ్రీ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్‌కూలర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిపోలో విధి నిర్వహణ ఉండే డ్రైవర్లు, కండక్టర్లకు వేసవిలో ఈ వాటర్‌కూలర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ సైదులునాయక్, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి సుంకరి శ్రీనివాస్, ఆర్టీసీ ఉద్యోగులు హరీష్, ఏకాంబరం, ఆర్‌వీ సింగ్, లచ్చయ్య, సాగర్, సైదులు, జానీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన గీత కార్మిక సంఘం నాయకుడు మాదగాని యల్లయ్య (105) అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యల్లయ్య కొద్ది రోజులుగా చిన్న కుమార్తె స్వగ్రామమైన మండలంలోని కొత్తగూడెంలో ఉంటున్నారు. ఆదివారం ఆ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలి : డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ పార్థసారధి

పెన్‌పహాడ్ : పోలీసులు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని డీఎస్పీ పార్థసారధి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండకాలం కావడంతో దొంగల బెడద ఎక్కువ ఉంటుందని, సిబ్బంది ఎప్పటికప్పుడు గస్తీ నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సూర్యాపేటరూరల్ సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ గోపికృష్ణ, ఏఎస్‌ఐ రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ధరావతు వీరన్ననాయక్

చివ్వెంల : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వల్లభాపురం, ఉండ్రుగొండ, తుల్జారావుపేట, అక్కలదేవిగూడెం, రోళ్లబండతండా, ఐలాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు అరబెట్టిన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, సీసీలు ఉపేందర్, వెంకన్న, మహిళ సంఘాల సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లు



ఎండిన పొలంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : నాడు కేసీఆర్ పాలనలో కాల్వల్లో కాళేశ్వరం నీళ్లు పారిస్తే నేడు కాంగ్రెస్ పాలనలో రైతు కళ్లల్లో కన్నీరు కారుస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కేశవాపురంలో ఎండిన పొలాల్లో నిరసన వ్యక్తం చేస్తూ రైతులతో మాట్లాడారు. ఎండిన పొలాన్ని చూసిన రైతులు గుండెలు బాదుకుంటూ విలపిస్తున్నారని అన్నారు. ఈ నెల 27న జరిగే బీఆర్‌ఎస్ వరంగల్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తూం వెంకన్న, నాయకులు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలు ప్రారంభించాలని ధర్నా

చివ్వెంల : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య అన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు బాష్పంగు సునిల్, నల్లగొండ వెంకన్న, నల్లగొండ లింగయ్య, కోడి బండ్లయ్య, అభిమాల వెంకన్న, శిగ రవి, ఉప్పుల మల్లయ్య, దండ మల్లయ్య, బచ్చలకూరి పిచ్చయ్య, పోతలింగం, వెంకన్న పాల్గొన్నారు.



ధాన్యం రాశుల వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



తాళ్లగడ్డ (సూర్యాపేట) : బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు



తిరుమలగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబిద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, రంగరాజు రుక్మారావు, నాయకులు కందుల రమేష్, పంతంగి సాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఎక్స్‌రోడ్డులో బీజేపీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లాచారి, వెంకన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మాజీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, ఉప్పుల లింగయ్యయాదవ్, అంబటి రమేష్, సైదులు, ఇరుగు సురేష్, రఫీక్, సాయికృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి మధుగౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాపర్తి వెంకన్న, తాడోజు జనార్దనాచారి, నాగేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పేర్వాల లక్ష్మణ్‌రావు, ధరావతు శ్రీనివాస్‌నాయక్, రాచకొండ రామకృష్ణ, రమావత్ మంగ్యానాయక్, జంపాల వెంకటేశ్వర్లు, దొంగరి అంజయ్య, పెద్దపోలు రాజశేఖర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలో అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్, తిమ్మాపురం, రామన్నగూడెంలతో పాటు మండల వ్యాప్తంగా ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కూరశంకర్, మాజీ ఎంపీపీ మీలా చంద్రకళ, నల్లగుంట్ల నరేష్, బైరబోయిన నాగయ్య, జిన్న అశ్విన్, సత్తయ్య, సురేష్, నాగరాజు, నర్సయ్య, యాకస్వామి, గణేష్, రాంబాబు, రవి పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మేక శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వై.దీన్‌దయాళ్, ఎం.యాదగిరి, మూల వెంకట్‌రెడ్డి, బంగారి ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, కొండా సోమయ్య, వేల్పుల శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డాణం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తుల సీదాస్, విక్రమాచారి, శ్రీహరి, గంగాధర్, రాము, నితిన్‌రెడ్డి, జనార్దన్, ప్రశాంత్, అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సంధ్యాల సైదులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాటి కరుణాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్వొకేషన్ డే



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కోదాడ: పట్టణంలోని జయ పాఠశాలలో శనివారం రాత్రి కాన్వొకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, హెచ్ఎం. చిలువేరు వేణు, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు ఉన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి

అనంతగిరి: అటల్ బిహారీ వాజ్‌పేయి బీజేపీకి చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతా రెడ్డి అన్నారు. ఆదివారం అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారంలో నిర్వహించిన వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అయోధ్య ఉద్యమంలో పాల్గొని మీర్జాపూర్‌లో 30 రోజుల జైలు జీవితం గడిపిన దాములూరి సత్యనారాయణ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, వెంకటేశ్‌బాబు, జనార్దన్, యాకోబు పాల్గొన్నారు.

భిక్షం మృతికి సంతాపం

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాల్వాయి భిక్షం ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు బద్దం యాదగిరి, బైరబోయిన మహరాజు, సైదుల కిరణ్, సోమయ్య ఉన్నారు.